# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# రాజైన దావీదు (మొదటి భాగము)

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Lazarus

ద  త్తత చేస  ఎకు న్న  వారు: Ruth Klassen

అనువాద  ము చేసినవారు: Paul Prabhakar P.

స  మర్పించు వారు: Bible for Children

www.M1914.org

BFC
PO Box 3
Winnipeg, MB R3C 2G1
Canada

©2015 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

సౌలు దావీదును చంపుటకు చూచుచుండగా దావీదు అతనికి దూరముగా పారిపోయి అరణ్యములో ఒక గుహను తనకు స్థావరముగా చేసుకొన్నాడు. యించుమించు నాలుగు వందలమంది మనుష్యులు దావీదుతో ఉన్నారు.



కొన్నిసందర్భములలో సౌలు సైనికులు దావీదు ఉండే స్థలానికి చాలా దగ్గరగా వచ్చారు కాని దావీదు వెంటనే వేరొక చోటుకు మారిపోయేవాడు.



దావీదు తప్పించుకొనుటకు కొందరు యాజకులు
సహాయము చేశారని దోయెగు అను వాడు సౌలుకు చెప్పాడు.
యాజకులనందరిని చంపమని సౌలు ఆజ్ఞ యిచ్చినప్పుడు
అతని సైనికులు హతము చేయనొల్లకయుండగా దోయెగు
వారిమీదపడి యించుమించు యెనుబది అయిదుగు
యాజకులను హతమార్చాడు. అది చాలా
దుర్మార్గమైన పని.





సౌలు దావీదును
వెదుకుతూ దావీదు అతని
జనులు దాగియున్న
గుహలోనికి వచ్చాడు.
సౌలు ఒక్కడే ఒంటరిగా
ఉన్నాడు.

దావీదు చాలా సులభముగా
సౌలును చంపగలిగి ఉండేవాడు.
కాని అతడు అలాగు
చేయక సౌలు యొక్క
వస్త్రపుచెంగును
కోసి తన దగ్గర
ఉంచుకొన్నాడు.



సౌలు వెళ్లిపోయిన తరువాత దావీదు గుహలోనుండి బయటకువెళ్లి కేకలు వేసి సౌలుతో- నిన్ను చంపక నీ వస్త్రపుచెంగును మాత్రమే కోసితిని గనుక నావలన నీకు కీడు ఎంతమాత్రమును రాదు" అని చెప్పాడు.

తాను దావీదు యెడల జరిగించిన వాటి విషయమై సౌలు బాధపడ్డాడు కాని తరువాత మరలా తన సైన్యములో మూడువేలమందిని ఏర్పరచుకొని దావీదును చంపుటకు బయలుదేరాడు. ఒకరాత్రి సౌలు సైనికులందరూ నిద్రించుచుండగా దావీదు, అబీషైలు సౌలు సైన్యములో చొరబడ్డారు.





"దేవుడు ఈ దినమున నీ శత్రువును నీ తికప్పగించాడు"; కాబట్టి "నీ చిత్తమైతే ఆ ఈటెతో ఒక్కపోటు పొడిచి, నేనతనిని భూమికి నాటివేతును, ఒక దెబ్బతోనే పరిష్కారము చేస్తాను" అని అబీషై దావీదుతో చెప్పాడు.



కాని దావీదు అందుకు నిరాకరించి సౌలు ఈటెను నీళ్ళ బుడ్డిని తీసుకొని అవతలకుపోయి దూరముగా కొండమీద నిలిచి, సౌలుకు వినబడునట్లు కేకవేశాడు. మరియొకసారి తనను దావీదు చంపగలిగియుండికూడా తనను చంపలేదని సౌలు తెలుసుకొని నేను తప్పుచేశాను అని దావీదుతో చెప్పాడు. తాను సౌలు మాటలను నమ్మలేనని దావీదుకు తెలుసు.





మొదట సౌలును, ఆ తరువాత దావీదును రాజుగా అభిషేకించిన ప్రవక్తయైన సమూయేలు మరణించాడు. ఫిలిష్తీయులు దండెత్తి ఇశ్రాయేలు దేశము మీదికి రాగా సౌలు దేవునికి అవిధేయత చూపి భయంకరమైన పాపము చేశాడు.

మృతులలో నుండి సమూయేలును రప్పించుటకు కర్ణపిశాచముగల ఒక స్త్రీని పిలిపించాడు. ఆ రాత్రి సౌలుకు ఒక భయంకరమైన సందేశం వచ్చింది.



".....దేవుడు నిన్ను ఎడబాసి నీకు పగవాడు కాగా నన్ను అడుగుటవలన ప్రయోజనము ఏమి? నా ద్వారా ఆయన సెలవిచ్చినట్లు నీ చేతిలోనుండి రాజ్యమును తీసివేసి దావీదునకు దానిని యిచ్చియున్నాడు. రేపు నీవును నీకుమారులును నాతోకూడా ఉందురు. దేవుడు నిన్నును ఇశ్రాయేలీయులను ఫిలిష్తీయుల చేతికి అప్పగించును" అని సమూయేలు సౌలుకు చెప్పాడు. ఈ మాటలు విన్నప్పుడు సౌలు భయముతో వణకిపోయాడు.



ఫిలిష్తీయులు యుద్ధము చేయగా
ఇశ్రాయేలీయులు వారిముందు నిలువలేక
పారిపోయారు. ఫిలిష్తీయులు సౌలు
కుమారులందరిని
మరియు దావీదుకు
ప్రాణస్నేహితుడైన
యోనాతానును
కూడా చంపారు.



అంబులు వేయువారికంటపడి
సౌలు తీవ్రముగా గాయపడి తన
ఆయుధములను మోయువానితో-
సున్నతిలేని వీరు వచ్చి నన్ను పొడిచి
అపహాస్యము చేయకుండునట్లు నీ
కత్తి దూసి దానిచేత నన్నుచంపు"
అని చెప్పాడు. భయము చేత అతడు
అలాగు చేయకుండగా సౌలు తన
కత్తిని పట్టుకొని దానిపైపడి
తన్నుతాను చంపుకొన్నాడు.





మరునాడు ఫిలిష్తీయులు చనిపోయిన
సౌలును అతని కుమారులను కనుగొని
అతని తలను ఛేదించి అతని
మొండెమును ఇశ్రాయేలు పట్టణపు
గోడకు తగిలించారు. ధైర్యవంతులైన
కొందరు ఇశ్రాయేలీయులు లేచి సౌలు
మొండెమును అతని కుమారుల
కళేబరములను బేత్షాను పట్టణపు
గోడమీదనుండి దించి యాబేషునకు
తిరిగి వచ్చి వాటిని దహనము చేసి
వారి శల్యములను పాతిపెట్టారు.



ఈ వార్తను విని దావీదు సౌలును, యోనాతానును, ఇశ్రాయేలు జనులును యుద్ధములో కూలిరని వారిని గూర్చి దుఃఖపడుచు ఏడ్చుచు సాయంత్రము వరకు ఉపవాసమున్నాడు.

సౌలు అకారణముగా దావీదును చంపుటకు
ప్రయత్నించినను దావీదు దేవునికి భయపడి
ఆయన అభిషేకించిన సౌలును చంపక దేవుని
ఘనపరచాడు. కనుక ఇప్పుడు దేవుడు
దావీదును ఘనపరచి ఇశ్రాయేలీయులపై
రాజుగా సౌలు స్థానములో నియమించాడు.



రాజైన దావీదు (మొదటి భాగము)

ఈ కథను మనము బైబిలులో

1 సమూయేలు 24-31,
2 సమూయేలు 1-2 అధ్యాయాలు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము.

ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.